# 5.నదీ ప్రాశస్త్యం-కృష్ణమ్మ వైభవం-సద్గురు నృసింహేశ్వర ఐతిహ్యం

- రుద్రపాక జితేంద్రకుమార్

'సృష్టిలో సమస్త జీవరాశికి జలమే ఆధారం'. జలమే లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు. అందుకే పంచభూతములలో జలమే శ్రేష్ఠమైనదిగా చెప్పబడుతున్నది. ఆ జలము యొక్క స్థానం అంతరిక్షము. ఆకాశము నుండి క్రిందకి వస్తున్నప్పుడు 'అహి' అనే మేఘానికి తగిలి వర్షధారలుగా జలం కురుస్తున్నది. అలా కురిసే జలధారలే 'నదులు' అని 'అధర్వణ వేదము' చెబుతున్నది.

**నదీ ప్రాశస్త్యము :-** 'పరోపకారాయ వహన్తినద్యః' ఈ జీవితం పరోపకారమునకే అని ప్రవహిస్తూ 'ఫలాపేక్ష లేని కర్మ సిద్ధాంతాన్ని పాటించండి' అని సందేశమిస్తాయి నదీమ తల్లులు. అనేక నదులు తమ పవిత్ర జలాలతో భారతమాతను అభిషేకిస్తున్నాయి. ఈ నదీ తీరాలలో దేవీదేవతలు వెలసి వాటి పవిత్రతను మరింత ఇనుమడింపజేయగా, చారిత్రక ప్రాధాన్యతతో, ఆ నదీ తీర ప్రదేశాలు ప్రముఖ ధార్మిక క్షేత్రాలైనాయి. నదీ స్నానం పుణ్యమని భావించే హిందువులు, భుక్తిని ముక్తిని ప్రసాదించే తల్లిగా నదిని ఆరాధిస్తారు. ఈ నదులు మన సంస్కృతికి ప్రతీకలు. మన చరిత్రకు సాక్షీభూతాలు. నదీ తీరాలు... మహోన్నత మానవతా వాదానికి ఆలయాలు. కుల, మత, భేద, ధనిక తారతమ్యాలు లేకుండా నదులు అందరికీ జీవనాధారములు. నాగరికతా వికాసానికి పుట్టినిల్లు నదులు అని చెప్పవచ్చును.

**కృష్ణమ్మ వైభవము :-** దక్షిణ భారతదేశంలోని పెద్ద నదులలో కృష్ణానది రెండవది. ఇది భూమధ్యనదిగా పేరొందింది. కన్యారాశిలో బృహస్పతి ప్రవేశించగానే కృష్ణానదికి పుష్కరములు వస్తాయి. ఈ పుష్కర కాలములో స్నాన, దాన, పితృక్రియలు చేసిన అనంత పుణ్యఫల ప్రదములు. పూర్వము శ్రీమహావిష్ణువు చేత లోకకళ్యాణార్థమై కృష్ణానది సృష్టించబడింది. ఆ నదిని బ్రహ్మదేవుడు తన కుమార్తెగా స్వీకరించాడు. కాలక్రమమున లోకమంతా పాపభూయిష్టమైందని బ్రహ్మ దగ్గరున్న కృష్ణానదిని తీసుకుని, శ్రీకృష్ణుడు దానిని నిలపడానికి తగిన ప్రదేశంకై చూస్తుండగా దేవతలు, సహ్యముని ప్రార్థన మేరకు శ్రీకృష్ణుడు సహ్యాద్రిపై రావిచెట్టుగా రూపం ధరించి తన శరీరం వామభాగం నుండి కృష్ణానదిని సృష్టించాడు. **'కృష్ణా కృష్ణాంగ సంభూత, జంతూనాం-పాపహారిణీ!'** అని కృష్ణానది కీర్తించబడినది. సాక్ష్యాత్తు శ్రీకృష్ణుని శరీరం నుంచి పుట్టిన కృష్ణమ్మ పరమ పవిత్రమైనది. "కృష్ణానది సహ్యాద్రిపై నున్న చక్రతీర్థము నుండి పుట్టిందనే మరొక కథనము కూడా కన్పిస్తున్నది.

**కృష్ణ-కృష్ణాబాయి-కృష్ణవేణి-పాతాళగంగ :-** ఎన్నో పుణ్య నదులు పుట్టిన ప్రాంతం మహారాష్ట్రలో గల సహ్యాపర్వతం. మహారాష్ట్రలో ఈ సహ్యా పర్వతం నుండి కృష్ణానది జనించి మహాబలేశ్వరం మహాదేవుని ఆలయం వద్ద గల గోముఖం నుండి వెలువడి కృష్ణాబాయి అని పిలువబడుతున్నది. కృష్ణమ్మ ఆగ్నేయ మూలగా మహారాష్ట్ర నుండి 145 మైళ్లు ప్రవహించి దక్షిణ దిక్కునందు గల 'శివ స్వరూపమైన వేణి నదిని' తనలో కలుపుకుని కృష్ణవేణిగా మారుతున్నది. ఇలా కర్ణాటక నుండి ఆంధ్రదేశంలో మహబూబ్ నగర్ జిల్లా సంగమేశ్వర ప్రాంతంలో ప్రవేశించి శ్రీశైలంలో 'పాతాళగంగా' అని కృష్ణానది పిలువబడుతూ నాగార్జున సాగర్ చేరి మూసీనది, మున్నేరును కలుపుకుని విజయవాడ చేరి 63 కి.మీ. దిగువకు ప్రవహించి రెండు పాయలుగా చీలి దివి సీమను ఏర్పర్చి హంసల దీవి దగ్గర బంగాళాఖాతంలో కలుస్తున్నది.

ప్రవంతి పొరలి వచ్చినది. గోపాలుని పరమ పురుషునిగా తానొక నాయికగా అత్యంత మనోజ్ఞమైన భావావేశంతో మధుర భక్తికి లోనయిన సమయంలో ప్రథమంగా అతని నోటినుండి వెలువడిన పదం. ఆనంద భైరవి రాగం-ఆదితాళం, పల్లవి : శ్రీపతి సుతుబారికి నే - నోపలేక నిను వేడితే కోపాలా? మువ్వగోపాల?......

క్షేత్రయ్య పదాలు రాగ, తాళ ప్రయోగ వైవిధ్యంతో అలరారుతున్నవి. ఈయన తన పదాలలో సుమారు నలభై రాగాలను ఉపయోగించినాడు. క్షేత్రయ్య బహు దేవతామూర్తులను దర్శించి వారికి మువ్వగోపాలునితో అభేదం పాటించి మువ్వగోపాల ముద్రతోనే పదరచన చేసాడు. తమిళనాడులో వరహూరు శ్వేతవరాహునిపై మూడు, చిదంబరం తిల్లగోవింద రాజస్వామిపై రెండు, కంచి వరదరాజుస్వామిపై పదమూడు, చిదంబరం చెవ్వండి లింగనిపై ఆరు, వేదనారాయణ స్వామి (చిదంబరానికి మారు పేరు) పై రెండు, తిరువళ్ళూరు వీర రాఘవ స్వామిపై నాలుగు, శ్రీరంగేశునిపై రెండు, మధుర మధురపురీశునిపై ఒకటి, ఆంధ్ర రాష్ట్రంలోని కడప వేంకటేశునిపై ఒకటి, ఇనప్రోలు ఇనపురి స్వామిపై రెండు, తిరుమల వేంకటేశునిపై నాలుగు, సత్యపురి (సత్యవేడు) వాసుదేవునిపై ఒకటి, పాలగిరి చెన్నునిపై ఒకటి, శ్రీశైల మల్లికార్జునిపై ఒకటి, చలువ చక్కెరపురి నిలయునిపై ఒకటి, కోవళ్ళూరు మువ్వ గోపాలునిపై ఒకటి, కర్ణాటక ప్రాంతంలోనిదని చెప్పబడుతున్న యదుగురి చెలువరాయని పై ఒకపదం వంతున పదాలు రచించాడు. క్షేత్రయ్య రచించిన పదాలు మొత్తం 4,500 లేదా 4,100 పదాలు అయి ఉండాలని పండితుల అభిప్రాయం.

క్షేత్రయ్య మధుర తిరుమలేంద్రుని, తంజావూరు, విజయ రాఘవుని, గోలుకొండ పాదుషాను దర్శించినట్లు వారిపై చెప్పిన పదాల సంఖ్యను తెలిపే మేరువపదం ఒకటి ఉంది.

"వేడుకతో నడుచుకొన్న - విటరాయుడే
ఏడు మూడు తరాల నుండి - యెందునాగాని యెవలె ॥వేడు॥
కూడుకొని మువ్వగోపాలుడు - కృపగల్గి నావిభుడు
మధుర <u>తిరుమలేంద్రుడు</u> - మంచి బహుమాన మొసగి........"

ప్రాచీన అచ్చుపుస్తకాలు, వ్రాతప్రతులు, తాళపత్ర ప్రతుల్లోంచి శ్రీ విస్సా అప్పారావుగారు 330 పదాలను సేకరించి క్షేత్రయ్య పదములు అనే పేరుతో ప్రకటించారు. పిఠాపురం రాజావారు గిడుగు సీతాపతి పర్యవేక్షణలో 380 వరకు సేకరించి ప్రకటించియున్నారు. అంటే క్షేత్రయ్య రచించిన మొత్తం పదాలలో ఈనాడు మనకు లభ్యమవుతున్నవి దాదాపు 380 పదాలు మాత్రమే. ఆంధ్రజాతి గర్వించదగ్గ పదకవితా చక్రవర్తి క్షేత్రయ్య మన ప్రాంతవాసి కావడం నిజంగా మనకు గర్వకారణం. అతడు ఆనాడు వినిపించిన పదకవితలతో కృష్ణవేణమ్మ పులకించి, పరవశించి, బిర బిరా పొంగి పొరలి ప్రవహించి ఉంటుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇదంతా ఆకృష్ణమ్మ తల్లి పర్యావరణ ప్రాశస్త్యమనియే చెప్పవచ్చు.

అధ్యాపకురాలు, తెలుగుశాఖ
సిహెచ్.ఎస్.డి. సెయింట్ థెరిసా (స్వయంప్రతిపత్తి) మహిళా డిగ్రీకళాశాల
ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.